

పెంకరాశి భోజనాలు తెమిల్చేసుకుని తాంబూలం వేసు కుంటూ, వాళ్ళనీ వీళ్ళనీ వేళాకోళం చేసుకుంటూ కూర్చున్నారు సుబ్బారావూ సీతాను. కబుర్లమీద కబుర్లు, కథలమీద కథలు చెప్పుకుని విరగబడి నవ్వుకుంటున్నారు. గంటలు క్షణాలలో పరిగెడుతున్నందువల్ల, గడియారం ఆ వేగంతో పోటీచేయలేక ఆవేగంతో తొమ్మిది గంటలు కొట్టింది ఇవాచాలు అనిధ్వనిస్తూ.

ఒక నిముషం క్రితమే ఒక జోకుకు రెండు నిముషాలపాటు నవ్వి అలిసిపోయిన సీత మంచం పట్టెమీద జేరగిలబడి కళ్లుమూసుకుంది. సుబ్బారావు మంచంమీద పడుకుని ఇంకో తెలివైన విట్టుకోసం పేపరు వెతుకుతున్నాడు.

సీత, దాపమీద తమలపాకు ఒకటి తీసుకుని శ్రద్ధగా పరిశీలిస్తూ భగవంతుడి శిల్ప చాతురికి ఆశ్చర్యపడుతోంది.

"సీతా చూశావా! సిడ్నీ సిల్వెస్టర్ తో స్పైనూ విడాకులిచ్చుకున్నారు చూశావా?" అన్నాడు సుబ్బారావు హఠాత్తుగా ఉల్కిపడి లేచి కూర్చుని.

సీత కూడా ఉలికిపడింది.

"అరరరె! ఎంత పని జరిగింది! ఎప్పుడుటా?" అంది ఆందోళనతో.

సుబ్బారావు పేపర్లోకి తొంగిచూసి, "జూన్ 12. అంటే నిన్న అన్నమాట" అన్నాడు విచారంగా.

"అయితే ఏమండీ! ఇంతకీ సిడ్నీ సిల్వెస్టరంటే ఎవరాయనా?" అంది సీత కళ్లు పెద్దవి చేసి, అమాయకత్వానికి అభినయం పడుతూ.

"ఏమో నాకూ తెలీదుసుమీ" అన్నాడు సుబ్బారావు విచారంగా.

ఉత్తరక్షణంలో ఇద్దరూ కుళ్ళి పొట్ట చెక్కలయేలా నవ్వుకున్నారు. పెరట్లో చెట్టుమీద పిట్టజంటలో, పెంటేడి, "వాళ్ళని చూసైనా బుద్ధి తెచ్చుకోరాదూ...ఎప్పుడూ

# పొరపొచ్చాలు

ఎం. కనకదుర్గ * * * *

నీవిద్రానువ్వూను... ఓ ముద్దూ ముచ్చటా లేదు" అని సాధించింది.

* * *

సుబ్బారావుకి సీతకీకూడా ఇష్టమైన వాటిలో భమిడిపాటి కామేశ్వరరావు పుస్తకం, వంకాయకూరా, కేలంగి, సిలోన్ రేడియో, బోనసు, మనియార్డర్లు రావడం, రుఢంమీద ప్రయాణం, పైనచెప్పిన జోకూ ఎగు చెప్పుకోవాలి; ఇద్దరికీ ఇష్టంలేని వాటిలో సుబ్బారావు ఆఫీసు మానేజరూ, కాకరకాయకూరా, పిల్లలూ, కేస్కర్ వగైరాలు.

ఒకరికి నచ్చి రెండోవారికి నచ్చనివాటి జాబితాలో స్త్రీ స్వాతంత్ర్యం, శేదాళి ప్రోగ్రాములూ, ఆడది ఉద్యోగం చెయ్యడం, శాస్త్రీయసంగీతం, వార్తాపత్రిక, విడాకులకు సదుపాయాలు సులువుకావడం, ప్రబంధ పఠనం ముఖ్యమైనవి.

సిల్వెస్టర్ దంపతులు చేసిన ఓఘాయిత్యం గురించి నవ్వి నవ్వి అలసిపోయాక, సీత మెల్లిగా అడిగింది. "ఎందుకండీ విడాకులూ..." అని.

ఇంకో క్షణం ఆలోచించి 'అతని చొక్కా ఈవిడకి నచ్చలేదా ఏవిటి... అసలు దొరలంతేటగా పాపిడి వంకర అనో, బొత్తిగా వంకరలేకుండా మరీ వత్రి అందంగా తిప్పట్టేందికి వీల్లేకుండా ఉందనో వంక పెట్టి విడాకులు పుచ్చుకుంటారుటగా" అంది.

సుబ్బారావు నవ్వాడు. "మరీ అంత చేటుకాదులే. అలాటివన్నీ సినిమాల్లోనూ నైట్ క్లబ్బుల్లోనూ తిరిగేవాళ్లు చేసేవిలే. అక్కడకూడా సంసారులు స్థిమితంగానే ఉంటారుట. ఇంతకీ సిడ్నీ సిల్వెస్టరు విడాకులకి కారణం అలాటిదికాదు. వాళ్లు పన్నెండేళ్లు నిక్షేపంలా కాపరం చేశారట. నలుగురు పిల్లల్ని కన్నారట. వాళ్లిద్దరి తత్వాలూ పొసగవని ఇపుడు అనిపించి ఆ కారణంమీదనే ఇద్దరూ విడాకులు అడిగారుట" అన్నాడు సుబ్బారావు.

"ఇపుడా! పన్నెండేళ్ళు కాపరం చేశాక వాళ్ళ తత్వాలు పొసగవని తెలిసిందా అతగాడికి!"

"అతగాడంటావేం? ఆమెగారికీ కూడా ఈ మాటే అనిపించిందిటగా."

"వాళ్ళ తలకాయలా ఉంది. అతనిపుడు కద్రిలేకి ఆవిడ బతుకేంగాను. నడివయసులో [illegible] కట్టుకుంటాడూ? అంతా ఈ విడాకుల మూలాన—"

సుబ్బారావు లేచి కూర్చున్నాడు. "పిల్లా అపరాత్రివేళ పొమలీ ప్రాబ్లెంస్‌తో తల బద్దలు కొట్టుకోవడం నాకు హాబీకాదుగాని విడాకుల సదుపాయాన్ని తిట్టకు. విడాకు లుండబట్టే ఆవిడ బతికిపోయింది. లేకపోతే ఖర్మ. చేశావా దేవుడా అని ఇష్టంలేని కాపరం చేస్తూ బతుకున్నాళ్ళూ ఏడుస్తూ [illegible] చేసే అవు దాటు ఓంటెలా

# అల్పసంతోషి

'సాయంత్రం శ్యామల వచ్చింది.'

'ఊ...ఏమిటి విశేషాలు?' కాఫీ తాగుతూ అడిగాడు రామం.

'ఆ...ఏముంటాయి? సరేగాని అది కట్టుకొచ్చిందే ఆ చీర చూశారూ?'

'అదెప్పుడూ!! నేను చూడలేదే!' నవ్వుతూ అన్నాడు రామం.

'అబ్బా! పోదురూ! ఎప్పుడూ వేళాకోళమే' బుంగమూతి పెట్టింది సుబ్బులు.

'ఊ... చెప్పు.....ఈసారి చక్కగా వింటానుగా!'

'శ్యామల మొగుడు మొన్న పూనా వెళ్ళినప్పుడు తెచ్చేడట. ఎంత బావుందనుకొన్నారూ! చాలా చాలా బావుంది ఆ చీర. దాని పేరు ఏదో చెప్పింది కూడానూ! నోట్లో ఆడుతున్నట్టే ఉంది కానీ మర్చిపోయా.'

'కాంచనమాల చీరా? కామినీకదమ్ చీరా? లేకా...'

'అబ్బా! సినిమాస్టార్సు పేరు ఉండదండీ! అదేదో ఊరిపేరులా కుంది!'

'కొల్లేగాల్ చీరా? కంచిపట్టా?'

'ఆ...గుర్తొచ్చింది. కొల్లేగాల్ సిల్కటండీ! ఎంత బావుందనుకొన్నారూ? ఎంతో చక్కగా ఉంది. ఆ చీర కట్టుకొంటే శ్యామలకి ఎంత అందం వచ్చిందని. ఖరీదు కూడా అట్టే లేదు. నలభై లోపే!'

'నల్లగా అస్థిపంజరంలా ఉండి, భూమికి నాల్గడుగుల ఎత్తులో ఉంటే శ్యామలకే అంత అందంగా ఉంటే, తెల్లగా, పొడవుగా మెరుపుతీగలా ఉంటే నీకెంత బావుంటుందో...'

'అందుకనే, నాకు కొని పెడ్తారా?' అమాయకంగా అడిగింది సుబ్బులు.

'తప్పకుండా! నీకేం తక్కువ నా రాణీ...'

సుబ్బులు పొంగిపోయింది. 'మావారెంత మంచివారూ!' అనుకొంది.

* * * *

'ఎప్పుడూ చీరలూ, నగలూ, నీ మొదుముఖానికి అవే తక్కువయినట్టు. ఛా! నేనేం కొనేది లేదు.' చిరాగ్గా అన్నాడు విశ్వం.

'అవునవును, నాది మొదుముఖమే మరి. పెళ్లాం నోరారా ఒక చీర కొనమని అడిగితే, కొనడానికి మనస్సు రాదు కానీ, కబుర్లు చెప్పమంటే మా బాగా చెప్తారు. ఛీ! ఏం మనుష్యులో.' మండిపోతూ అంది కాంత.

'నేనేం కబుర్లు చెప్పటంలేదు. ఐనా నీ ముఖానికి సిల్కుచీరలెందుకు?'

'మరి మీకు మాత్రం ఊలెన్ సూట్లు దండగ కాదా!'

'నోరు మూసుకో! మరీ వాగావంటే, దవడ పగులుతుంది.'

'చేతకానివాళ్లు అంతకన్నా ఏం చేస్తారు!' ఏడ్పు లంకించుకుంది కాంత.

తమ్ముడూ, తమ్ముడి పెళ్లాం, ఎక్కడ వినిపోతారో అని భయపడుతూ: 'అబ్బా! ఊరుకోవే, మహమ్మారీ! తప్పకుండా రేపు కొంటానుగా!' బ్రతిమిలాడేడు విశ్వం చేసేదిలేక

వెంటనే ఏడ్పు మానేసి, విజయగర్వంతో నవ్వింది కాంత. రుసరుసలాడుతూ బయటికి పోయాడు విశ్వం!

పెరట్లోకి వెళ్తూ, బావగారి గదిలో గొడవ విని ఒక్కసారే విస్తుపోయింది సుబ్బులు. పాపం! కాంతని కొట్టాడో ఏమిటో!' అనుకొంటూ వెళ్ళిపోయింది.

* * * *

మర్నాడు క్రొత్తచీర కట్టుకొని, తెగమురిసిపోయింది కాంత!

'ఈ చీర కొనమన్నావనేనా, బావగారు అంత గొడవ చేశారూ? మీమరిది ఏం తెమ్మన్నా, ఎప్పుడూ కోప్పడరు' అమాయకంగా అంది సుబ్బులు.

'ఆ...మా వారికి, మీ ఆయనలా తేనెపలుకులు చేతకావు మరి. ఎంత తిట్టినా, కొట్టినా, అడిగినవల్లా కొని తెస్తారు. మరి మీ ఆయనో! మాటలతో కడుపు నింపేస్తాడు చమత్కారి కాబట్టి! పెళ్ళయి దగ్గర దగ్గర నాలుగేళ్ళవుతోందా? ఏం కొన్నాడు నీకు? ముచ్చటగా ఓ జాకెట్టుగుడ్డయినా తెచ్చాడూ? మీ ఆయన గొప్ప నాదగ్గరే చెప్తావు' వక్కాణింపుగా అంది కాంత:

నిజమే! తను ఏదడిగినా, తెస్తాననడమే గాని, ఒక్కటీ తేలేదు. అయితే మాత్రం? ఎంత ప్రేమగా మాట్లాడుతారు. ఒక్క నాడు కూడా తను చూడలేదు, బావగారూ తోటికోడలు సరదాగా మాట్లాడుకోడం! ఏడ్చి, దెబ్బలు తిని కొనిపించుకున్న చీర కట్టుకొంటే ఏం హాయి. ప్రేమతో మావారు తెచ్చే మల్లెపూల ముందు, ఈ చీరలూ, నగలూ ఏం పనికొస్తాయి? ఏమైనా మావారు చాలా మంచివారు' మళ్ళీ మనస్సులో అనుకొంది సుబ్బులు గర్వంగా!

సి. ఉత్తర

# పొరపొచ్చాలు

ఒదిగి కాపురం చెయ్యాలి. మనసులు వేరైతే మనుషులూ వేరవాల్సిందే" అన్నాడు.

"బావున్నాయి మాటలు. కథలో రాసుకుందురుగాని దాచిపెట్టుకోండి" అంటూ లేచి, తలుపులు గడియవేసి రాబోయింది సీత.

"అలాగే లే... మన తెలివితేటలు అక్కడితో ఆగిపోయాయి. కాబట్టి అంతే అంటావు" అన్నాడు సుబ్బారావు.

సీత తెల్లబోయింది. ఇంతమాట ఆయనెప్పుడూ అనలేదు. మనసు చివుక్కుమంది. అదోలా చూసింది.

సుబ్బారావు తలవంచుకున్నాడు.

ఇలా తగాయిదాలాడుకునే సుబ్బారావులూ, సీతమ్మలూ మర్నాటికల్లా యివి మరచిపోయి మామూలుగా ఉండవచ్చు. కాని, కొన్ని పెద్దవిషయాలు వచ్చేసరికి మనసులో అవి అలా నాటుకుపోతాయి. ఎంత మొగుడూ పెళ్లాలయినా గబుక్కున చెరిగిపోవు.

దాంపత్యంలో పొరపొచ్చాలనేవి కేవలం భేదాభిప్రాయాలవల్లనే వస్తాయనక పోయినా, వాటివల్ల చాలావరకు కలుగుతాయనవచ్చు. ఆ అభిప్రాయాలు బెర్లిన్ భవిష్యత్తుమీద, కేరళలో ప్రజాస్వామ్యం మీదనే కానక్కరలేదు. కాకరకాయకూర గురించి. రెండో అమ్మాయిని హైస్కూల్లో చేర్పించడం, మేనరికం చేసుకోవడం వగైరాలమీదకూడా కావచ్చు.

దూకుడుగా అన్నాననుకుంటే అనుకోండి గానీ, మనదేశంలో మొగుడూ పెళ్ళాల మధ్య పొరపొచ్చాలు రావడానికి సాంఘిక సమస్యలూ, సారస్వతాభిరుచులూ మొదలైన వాటిమీద ఏకాభిప్రాయం కుదరకపోవడం కారణం కాదు. మనవాళ్ళు అందా కాపోరు. పోలేరు. చదువుకోరకనక. చదువంటే కేవలం జాగ్రఫీ, లెఖ్ఖలూ అనే కాదు. సుఖంగా బతకడానికి, ఎదటివాళ్ళని అర్థం చేసుకోవడానికీ, మొగుణ్ణి నిజమైన స్నేహితుడుగా గ్రహించడానికీ పనికొచ్చే చదువు. ఆమాటకొస్తే ఈ చదువు మొగాళ్ళకి ఉండటంలేదు.

అందుకనే కాపురాలలో కలతలు. సీమ దొరలలా మనం కోర్టులకెక్కం కాబట్టి దాఖలాలు అంకెలతో చూపించలేమనుకోండి. అంతమాత్రాన లేవనలేముగదా.

మనలో ఇంకొక విశేషముంది. ఆపాటి ఈపాటి కలతలకు మనం అంతగా కలతచెందము. ఎక్కడైనా అలాగే జరగాలనుకోండి. బడిలో లతో జతికట్టడం కాదుగదా తగాదాలాడుకున్న పుడైనా దూరంగా పోవడానికి.

మాటవరసకి ఇందాకటికథలో సెల్వెస్టర్ దంపతులసంగతి చూద్దాం. ఆలుమగలిద్దరికీ తత్వాలు పొసగవని తేల్చుకోడానికి పన్నెండేళ్ళుపట్టిందిగదా. పన్నెండేళ్ళ తరవాత ఇకేంబుద్ధి అనకండి, పన్నెండేళ్ళు సర్దుకుందామని ప్రయత్నించినా సర్దుకోని భేదాలు వచ్చాయనీ వాళ్ళు శాయశక్తులా అవి పోగొట్టడానికి ప్రయత్నించి వుంటారని అనుకోవడం న్యాయం.

ఇదేమి టవిడ ఎంతసేపూ ఇంగ్లీషువాళ్ళ గొడవతో విసిగిస్తాందని మీరుకూడా అనకండి.

మా వారూ, మా అన్నయ్యా అలాగే అన్నారు. అసలాడది ఆర్టికిల్స్ రాయడమేమిటనే రకం మా అన్నయ్యా. అదేదో సిగరెట్లు కాల్చడంలాటిదైనట్టు.

తీరా నేను రాసినది ఒకటే అచ్చయి, ఇద్దరు మెచ్చుకునేసరికి "ఆ! ఆడదానివని వేశారు" అనితీసి పారేశారు. తరవాత పంతానికి మొగాడిపేరుతో రాసి పంపించాను అది ప్రింటు వేశారు అనుకోండి.

చెప్పొచ్చిందేమిటంటే, ఆడదీ అనగానే ఇలాతీసిపారేస్తారు కమీజుమీద దుమ్ము దులిపినట్టు.

దీనికి ఈరోజున ఏవొక్క పురుషుడినీ నేను తప్పట్టడంలేదు. ఇది అలవాటై, పరిపాటెఅయి, తరవాత సంప్రదాయమనిపించుకుని ప్రతిష్ఠ గడించి మెల్లిగా మనవరసరాలా ఎక్కబాగా వంటబట్టేసిపోయింది.

ముఖ్యంగా ఈ దృష్టిదంపతులలో కలతలు రేపడానికి దారి తీస్తోంది. ప్రణయ కలహాలన్నిటినీ మాని దాంపత్యాన్ని భగ్నం చేసే కల్లోలాలుగా పొరబాటుబడి నేనీ మాటలు రాయటంలేదు. నేనెరిగిన ఎందరో గృహిణుల మనసులను తెలుసుకొని. ఈ అభిప్రాయానికి వచ్చాను. ఇది వాళ్ళు ఎవరికీ చెప్పరు. ఆప్తులకు కూడా ఓ పట్టాన తెలియనివ్వరు. కడుపు చించుకుంటే కాళ్ళమీదపడాను ఎందుకులే అని ఊరుకుని అలాగే సర్దుకుపోతారు.

కాపరంలో పొరపొచ్చాలు రావడానికి అనేక కారణాలు ఒకరిపట్ల ఒకరికి (ఏవొకరికైనా కావచ్చు) గౌరవంలేకపోవడం, దాని మూలంగా బాధింపు, తరవాత కొప్పడతారన్న భయం; భయం కొద్దీదాపరికం, అబద్ధం, అలాగే అనుమానం. దాన్నిబట్టి అబద్ధం మనసులో చిరాకు,

(50వ పేజీ చూడండి)



# పుస్తక సమీక్ష

## సంసార సాగరం

గ్రంథకర్త: శ్రీ రాజమయ్యర్—తమిళంనుంచి అనువాదకులు: శ్రీ శ్రీవాత్సవ
దొరకుచోటు: ఆదర్శ గ్రంథ మండలి, విజయవాడ. పేజీలు: 328. వెల రు 2-50.

తమిళ భాషలో శ్రీ రాజమయ్యర్ రచించిన కమలాంబాళ్ చరిత్రమునకు తెలుగు అనువాదము. ఈ నవలకు తమిళ సాహిత్యంలో మంచి స్థానమున్నది. ఆ భాషలో చదవవలసిన మంచి పుస్తకాల్లో ఇదొకటి. రచయిత అతని చిన్న వయస్సులోనే ఇది రాశారు. గొప్ప సాంసారిక నవల. పాత్రలన్నీ సహజంగా వున్నవి. కథ వాస్తవంగా జరిగి నట్లువుంది. మామూలుగా సంసారాల్లోని ఆట పాటలను చిత్రించారు. పూర్తిగా చదివిన తరువాత ఇట్టి పాత్రలు సామాన్య జీవితంలో ఉండకుండా వుండవని అనుకోము. ఎవరినిమరిచిపోయినా మరిచిపోకపోయినా పొన్నమ్మాళ్‌ను, సుబ్బును మరిచిపోము. పుస్తకం చదివిన తరువాత, నిత్య జీవితంలో తటస్థపడే మనుష్యులను చూచినప్పుడెల్లా కమలాంబాళ్, పొన్నమ్మాళ్ లేక సుబ్బుల్లాగా వున్నారే అని పిస్తుంది. సరిగా ఆలోచిస్తే ఈ పాత్రలు ప్రతి దేశంలోను, ప్రతి రాష్ట్రంలోను, ప్రతి జిల్లాలోనూ వుంటయ్. కేవలం తమిళ దేశానికేగాదు. అవిభక్త మద్రాసు రాజధాని వారంతరూ చదివి తీరాలె. చిన్న, పెద్ద, స్త్రీ పురుషులందరూ చదవాలె. చదవటమేకాదు, చదివి వారి వారి మనస్సులను, చేష్టలను తెలుసుకోవాలె. తెలుసుకొని అంతటితో పూరుకోగూడదు. చెడును దిద్దుకోవాలె. అప్పుడే పుస్తకాన్ని చదివిన ఫలితం వస్తుంది. కేవలం పుస్తకం చదివి, బాగుందని ఆనందించి అవతల పారేస్తే లాభంలేదు

చిరుకులమ్ అనే గ్రామంలో ముత్తుస్వామి అయ్యర్, అతని భార్య కమలాంబాళ్, కూతురు లక్ష్మి వుంటారు—తమ్ముడు సుబ్రహ్మణ్యానికి అన్నగారంటే గురికొని, అతని భార్య పొన్నమ్మాళ్ గడుసుది—కమలాంబాళ్ అంటే కోపం. అసూయ. పసగు—భర్త అయిన సుబ్రహ్మణ్యాన్ని గూడా మందుపెట్టి చంపుకొంటుంది—ఆ గ్రామంలో అమ్మలక్కల మహా సభాధ్యక్షురాలైన సుబ్బు, పొన్నమ్మాళ్ తల్లి శంకరి అందుకు అనేక కుట్రలు పన్నుతారు ముత్తుస్వామి అయ్యర్ కాపరం చెడగొట్టాలెనని. కొంతవరకు పన్నాగాలు నెరవేరుతవి—ముత్తుస్వామి కాశీలో సన్యాశ్రమం తీసుకొనటం—చివరకు కాశీలో అందరూ కలిసికొనటం జరుగుతుంది.

పుస్తకంలో అసందర్భమైన అనుభవాలు ఎక్కడా లేవు హెచ్చు తగ్గులు లేకుండా కథ సాగిపోతుంది. పూర్వపు రోజుల్లో వున్న బందిపోటు దొంగల భయము, నరబలి వ్యవహారాలను గూర్చి కూడా రాస్తారు గ్రామ వ్యవహారాలు బాగా తెలుస్తవి. మధ్య తరగతి కుటుంబాలు ఈర్ష్యలు, ఓర్వలేనితనం ఎటువంటివో శక్తిమంతంగా చిత్రించారు. మనస్తత్వ చిత్రణ, వివిధ భాషా వివరణ చెప్పుకోతగినవి. కథలోని ప్రతి వ్యక్తి విశిష్ట స్వరూపస్వభావాలు వివరించబడినవి.

పుస్తకం అచ్చు బాగుంది. అనువాదం హాయిగా వుంది. 209 పేజీలో, పైన అధ్యాయం, తప్పుగా అచ్చువేయబడింది. ఇంకో రెండుమూడు అచ్చుతప్పులు వున్నవి. తమిళ భాషలో ఈ పుస్తకం ఇంకో బాగుండొచ్చు. వీలుగావుంటే ఇంకో చౌక ప్రతి గూడా వేసి ఇంటింటకి అందేటట్లు చూడాలె.

రా: ★

## పాప ప్రాచ్యాలు

(46 వ పేజీ తరువాయి)

మరికొన్ని పెద్ద కారణాలు: అత్తగారూ ఆడపడుచూను పగం చికాకులు, ఇంట్లో ఆడవాళ్లు తగవులాడుకుని, సాయంత్రం అలసి ఇంటికివచ్చిన మొగాడితో ఏకరువు పెట్టడంవల్లనే. అతడు కూడా కొన్నాళ్లు సరి చెబుతాడు. తరవాత ఎవరో ఒకని వంక కేసుకొచ్చి రెండోవాళ్ళని మందలిస్తాడు. చివరికి విసుగెత్తి ఇద్దరికీ దూరంగాపోతాడు.

ఇలాటి చెడుదలు లేని కాపరాలూ ఉంటాయి. నేనెరిగిన అరడజను సందర్భాలను బట్టి ఒకటి అర్థమైంది.

పెళ్లాం కాపరానికొచ్చిన కొత్తల్లో కొందరు భర్తలు మోజుకొద్దీనూ, ఆవిడ్ని సంతోష పెట్టాలనీ డబ్బంతా ఆమెకేయిచ్చి, కొంత అడ్డా దగ్గిర్నుంచీ కావలసినపుడే అడిగి తీసుకుంటారు. ఆవిడా ఈ పరపంలో స్వాతంత్ర్యం చవిచూచి, సరదాగ నే ప్రతి అర్ధణాకీ మురిపించి, అరవై ప్రశ్నలు వేసి మరీ మంజూరు చేస్తుంది. చివరకి కొన్నాళ్ళ తరవాత మొగాడు ఈసడ్డితనం అలవాటుపడితే

సరే సరిగాని—అతడుగనక మళ్ళీ తన స్వాతంత్రం తను ఉంచుకోవాలని హఠాత్తుగా అనుకుంటే అది చటుక్కున రాదు. అప్పుడు పెద్దసమస్య వస్తుంది. అతను మాటలంటాడు. ఆవిడ జవాబిస్తుంది. మాటా మాటా పెరగడంలో ఏదో ఓటి తూలుతుంది. ఎవరో ఒకరికి అది గుండెల్లో గాఢంగా గుచ్చుకుంటుంది. అభిమానంకొద్దీ అప్పటికా బాధని అలాగే అణుచుకుంటారు. అది అక్కడే ఉండిపోతుంది. భార్యభర్తల అనురాగంలో చిన్న అపశ్రుతి...

ఇంకోరకం భర్తలు భార్యని బొత్తిగా నమ్మరు. చేతికి కానీ ఇవ్వరు. ఇచ్చినా లెక్క అడుగుతారు. చెప్పినా సాధింపక మానరు చివరికావిడ మొండికెత్తి గాజులికీ పూసలికీ డబ్బు కావాల్సివచ్చి పప్పూ ఉప్పూ కొనడంలో అణా బేడా సాగుచేసి దాన్ని పోపుల పెట్లోనో, వత్తుల డబ్బాలోనో జాగ్రత్త చేసుకుంటుంది. అక్కర్లేని సరుకులు కావాలని చెప్పి డబ్బు తీసుకుంటుంది. ఒకవేళ సరుకే కొనిచ్చినా దాన్ని ఇరుగామెకు అమ్మి డబ్బు చేసుకునే భల్లాళ్ళనుకూడా నేను ఎరుగుదును. అలా ఇత్తదగ్గిర అబద్ధం చెప్పారంటే, ఆ గుస్తీతికి వాళ్ళు పూర్తిగా బాధ్యులు కారు.

వివాహం అనేది పవిత్రమైనదని, దాన్ని అపవిత్రం చేసేవారి దగ్గిర్నుంచీ అందరికీ తెలుసు. అయినా, భార్యాభర్తల సంబంధమే వాస్తవమైన, పరమమైన స్నేహం అన్న భావాన్ని అనేకులు గుర్తించరు.

ఆమె ఏదో నాలుగు గొడ్డు తెచ్చి పారేసేవాడు అన్నట్టుగా ఆవిడా, ఇంత వండి పారవేసి తిని కూర్చుంటుంది అన్నట్టుఆయనా ప్రవర్తించడం బాధాకరం.

మాంగల్యం ఎంత బలమైనదని మనం నమ్ముతున్నామో అంత సున్నితమైనదని కూడా గ్రహించాలి. దానికి దెబ్బతగలిన ఉత్తరక్షణాన పుస్తెలతాడు పడవలు లాగే మోకు అయిపోతుంది. ఈమాట భార్యలకన్న ఎక్కువగా భర్తలే గుర్తుంచుకోవాలి.

చిల్లర తగవులు వచ్చినపుడల్లా భయపడి ఒకరికొకరు దాసోహం మనాలనను. అవన్నీ తుపానులై కల్లోలాలు లేవదిస్తాయనీ, భార్యాభర్తలమధ్య దాటరాని అఖాతాలు ఏర్పడతాయనీ నా ఉద్దేశ్యం కాదు. చిల్లరతగవులు, చిన్నవిషయాలలో అభిప్రాయభేదాలూ, సన్నసన్నగా చివాట్లూ, మెల్లి మెల్లిగా సాధింపులూ బయలుదేరినప్పుడు వాటివల్ల ఒకరినొకరు అనుమానించడం, ఒకరికొకరు భయపడడం, ఒకరితో ఒకరు అబద్ధాలు చెప్పవలసిరావడం, దాపరికాలకు అలవాటు పడడం, ఇలాటివాటికి చోటివ్వకుండా జాగ్రత్తపడాలని. వీటికి చోటిస్తే అవే అగ్నిగుండారంలో ఒంటెలా అంతా వ్యాపించి, మనుష్యుల్ని దూరం చేస్తాయనను ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad